RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం


తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 127 | జూన్ 07 ఆదివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 127 | JUN 07 Sunday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


మహిళ సంఘ నిర్మాణాలను పూర్తి చేయాలి 2

## కేసీఆర్ నిర్వాకంతోనే కాళేశ్వరం కూలిపోయింది

### విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్‌రెడ్డి




**కొహెడ జనసంఘర్షణ**

రంగా రెడ్డి జిల్లా కోహెడలో అంతర్జాతీయ స్థాయి సమీకృత పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి నిరోధకులుగా మారుతున్న ప్రతిపక్షాలైన బీజేపీ, బీఆర్ఎస్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినా, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని ఆపే ప్రసక్తే లేదని, రాష్ట్ర వికాసం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఎంపీగా ఉన్నప్పుడు కోహెడ ప్రాంత రైతులకు ఇచ్చిన మాట ప్రకారం, గాలివానలకు తట్టుకునేలా అన్ని వసతులతో కూడిన శాశ్వత మార్కెట్‌ను రూ. 2,284 కోట్లతో 239 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ అధునాతన మార్కెట్ ద్వారా ఏటా రూ. 8 వేల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. అలాగే, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, కూర్చునే సదుపాయాలతో అత్యాధునిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. వ్యవసాయ రంగాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ నిర్వాకం వల్ల 'కూలేశ్వరం' అయిందని, రూ. లక్ష కోట్లు గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. అయినప్పటికీ, చుక్క నీరు ఎత్తిపోయకుండానే రాష్ట్రంలో ఈసారి లక్షల మెట్రిక్ టన్నుల వరి పంట పండిందని, గతంలో ఎక్కడ నీరున్నా కాళేశ్వరం వల్లేనని చేసిన ప్రచారం అబద్ధమని తేలిపోయిందన్నారు. 'వరి వేస్తే ఉరి' అనే రోజులు పోయాయని, తాము వరి రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తూ అండగా ఉంటున్నామని గుర్తుచేశారు. ఈ నెల 15 తర్వాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే ఢిల్లీ వేదికగా ప్రధాని మోదీతోనైనా, రాష్ట్రంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతోనైనా తలపడతామని హెచ్చరించారు. కేంద్రం నుంచి నిధులు ఎలా సాధించాలో తమకు బాగా తెలుసునని, భవిష్యత్తులో రాహుల్ గాంధీని ప్రధానిని చేసి తెలంగాణ ధాన్యాన్ని కేంద్రంతో పూర్తిగా కొనుగోలు

➤ మిగతా 2వ పేజిలో..

## మిడిల్ ఈస్ట్ ఉద్రికత్తలపై మోడీ సమీక్షా



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఒక అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో పీఎం-ఆర్థిక సలహా మండలి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ యుద్ధ వాతావరణం ఎప్పుడు ముగుస్తుందో తెలియని అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న తరుణంలో, ఆ ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై పడకుండా తీసుకోకూడసిన ముందస్తు రక్షణాత్మక చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది.

ముఖ్యంగా అంతర్జాతీయ ఒడుదొడుకులను తట్టుకుని దేశీయ ఆర్థిక వృద్ధి రేటును స్థిరంగా బలోపేతం చేయడం, ప్రపంచ మార్కెట్లలో వస్తున్న మార్పుల వల్ల తలెత్తే సవాళ్లను

## నీట్ రీఎగ్జామ్ ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలను ఖండించిన ఎన్టీఏ

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్ - యూజీ రీ-ఎగ్జామ్ ప్రశ్నపత్రం కూడా లీక్ అయిందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఆరోపణలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తీవ్రంగా ఖండించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో జరుగుతున్న ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని, విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను తప్పుదారి పట్టించే లక్ష్యంతోనే కొందరు ఇలాంటి మోసపూరిత పుకార్లను వ్యాప్తి చేస్తున్నారని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పష్టం చేసింది. ప్రశ్నపత్రం ముందే లీక్ అయిందని లేదా విక్రయిస్తున్నారంటూ వస్తున్న క్లెయిమ్‌లలో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పింది. పరీక్షను అత్యంత పారదర్శకంగా, కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలతో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించింది. ఇలాంటి అభ్యంతరకరమైన మరియు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న సోషల్ మీడియా ఛానళ్లు, ఖాతాలను ఇప్పటికే గుర్తించామని, వాటిని తక్షణమే తొలగించేలా




చర్యలు

## పరిశ్రమలకు అనూలంగా వాతావరణం

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మలేషియా జనసంఘర్షణ**

తెలంగాణలో సెమీకండక్టర్ పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూలమైన వాతావరణం ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను సందర్శించిన మలేషియా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మలేషియాకు చెందిన ప్రముఖ కంపెనీలు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టాలని ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి 'సెమీకండక్టర్ ఎకోసిస్టమ్'ను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతోందని, హైదరాబాద్‌ను చిప్ డిజైనింగ్, ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక రంగాలలో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి వివరించారు. తెలంగాణలో సెమీకండక్టర్లతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్ వంటి రంగాలలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని శ్రీధర్ బాబు ఈ భేటీలో పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడంలో అంతర్జాతీయ భాగస్వామ్యాలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ముఖ్యంగా సెమీకండక్టర్ అసెంబ్లీ,

## ఘోర రోడ్డు ప్రమాదంలో 8 మంది మృతి

**చండీఘడ్ జనసంఘర్షణ**

పంజాబ్ రాష్ట్రంలో శనివారం ఒక విషాదకరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఫిరోజ్‌పూర్-ఫాజిల్కా జాతీయ రహదారిపై రెండు వాహనాలు ఒకదానికొకటి బలంగా ఢీకొనడంతో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవల మరణించిన తమ బంధువు అస్థికలను బియాస్‌లోని రాధా సోవామి డేరా వద్ద పవిత్ర జలాల్లో నిమజ్జనం చేయడానికి వెళ్తుండగా ఈ దారుణం జరిగింది. జలాలాబాద్‌కు



## కేసీఆర్ నిర్వాకంతోనే కాళేశ్వరం కూలిపోయింది

**మొదటిపేజీ తరువాయి..** చేయిస్తామని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని, ఇక్కడి 1.34 కోట్ల జనాభా అవసరాలకు తగ్గట్టుగా కాలుష్య రహిత పరిశ్రమలతో 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మించబోతున్నామని సీఎం వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన టాప్ 500 కంపెనీలను ఇక్కడికి తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటే, బీఆర్ఎస్ నేతలు తాము అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామనడం వారి అసూయకు నిదర్శనమన్నారు. 'కారు' పూర్తిగా చెడిపోయి కార్ఖానాకు చేరిందని, దానికి ఎన్ని మరమ్మతులు చేసినా ఇక పనికిరాదని ఎద్దేవా చేశారు. వరంగల్ విమానాశ్రయం వంటి ఎన్నో ప్రాజెక్టులను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన 2034 వరకు కొనసాగుతుందని, 'ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్' అనే నినాదంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

## పరిశ్రమలకు అనూలంగా వాతావరణం

**మొదటిపేజీ తరువాయి..** టెస్టింగ్, ప్యాకేజింగ్ రంగాలలో మలేషియాలోని 'పెనాంగ్' నగరానికి ఉన్న సుదీర్ఘ అనుభవం తెలంగాణ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ చర్చల అనంతరం తెలంగాణ-మలేషియా దేశాల మధ్య సాంకేతిక నైపుణ్యాలు, పెట్టుబడి సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఇరుపక్షాలు ఒక అవగాహనకు వచ్చాయి. మలేషియా ప్రతినిధి వైబీ జగదీప్ సింగ్ దియో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, ఇక్కడి మౌలిక వసతులు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఉమ్మడి ప్రయోజనాల కోసం తెలంగాణతో కలిసి పనిచేసేందుకు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు తమ దేశానికి చెందిన పలు కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.

## సింగరేణిలో 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు

**సగటున 50 లక్షల టన్నులు ఉండాల్సింది**

**కొన్ని ప్రాజెక్టుల్లో పనులు ఆగిపోవడంతో తగ్గిన ఉత్పత్తి**

**సింగరేణి సంస్థ వివరణ**

హైదరాబాద్, జూన్6 : తెలంగాణకు చెందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రస్తుతం బొగ్గు నిల్వలు, టెండర్ విధానాలు, ఆరోపణలపై వివరణ ఇచ్చింది. ప్రస్తుతం 26.51 లక్షల టన్నుల బొగ్గు మాత్రమే అందుబాటులో ఉందని సంస్థ తెలిపింది. గత 10 సంవత్సరాల్లో ఇదే అత్యల్ప స్థాయి స్టాక్‌గా నమోదు అయినట్లు స్పష్టం చేసింది. 2014-2024 మధ్య సగటు బొగ్గు నిల్వలు సుమారు 50 లక్షల టన్నులుగా ఉన్నాయని, అయితే ప్రస్తుత తగ్గుదల అసాధారణం కాదని.. ఇది సాధారణ ఉత్పత్తి, రవాణా పక్రియలో భాగమేనని సంస్థ తెలిపింది. వర్షాకాలంలో థర్మల్ విద్యుత్ అవసరాల కోసం కనీసం 30 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు అవసరమని కూడా వివరించింది. ఓవర్ బర్డెన్ పనులకు టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేసినట్లు సింగరేణి స్పష్టం చేసింది. సైట్‌ను ప్రత్యక్షంగా పరిశీలించకుండా కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేయడం, మధ్యలో నిలిపివేయడం వంటి సమస్యలు ఎదురవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. శ్రీరాంపూర్ -2 సహా కొన్ని ప్రాజెక్టుల్లో పనులు మధ్యలో ఆగిపోవడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లిందని వివరించింది. ఈ కారణంగా మే 2025 నుంచి సైట్ విజిట్ సర్టిఫికేట్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. మెడికల్ బోర్డు నియామకాల్లో అక్రమాల ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ విచారణ కొనసాగుతోందని సంస్థ తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు అరెస్టులు జరిగినట్లు, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. అలాగే విజిలెన్స్ విభాగం కూడా అంతర్గత విచారణను కొనసాగిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం పేర్కొంది. మొత్తం వ్యవహారంపై పూర్తి పారదర్శకతతో చర్యలు తీసుకుంటున్నామని సంస్థ స్పష్టం చేసింది.

-

## మిడిల్‌ఈస్ట్ ఉద్రిక్తత్తలపై మోడీ సమీక్షా

**మొదటిపేజీ తరువాయి..** సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచడంపై ఆర్థిక నిపుణులతో ప్రధాని సుదీర్ఘంగా ఆలోచనలు పంచుకున్నారు. దేశంలో వ్యాపార, పెట్టుబడి రంగాలకు మరింత అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేలా ఆర్థిక సంస్కరణలను మరింత వేగవంతం చేయడం వంటి అంశాలపై ఈ సమావేశంలో వ్యూహాత్మక దిశానిర్దేశం జరిగినట్లు సమాచారం.

## నీట్ రీఎగ్జామ్ ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలను ఖండించిన ఎన్టీఏ

**మొదటిపేజీ తరువాయి..** తీసుకోవాలని ఆయా ప్లాట్‌ఫామ్‌లతో పాటు సైబర్ క్రైమ్ అధికారులకు నివేదించినట్లు ఎన్‌టీఏ పేర్కొంది. తప్పుడు సమాచారాన్ని సృష్టించడం, దానిని ఇతరులకు ఫార్వార్డ్ చేయడం తీవ్రమైన నేరమని హెచ్చరిస్తూ.. దీనిపై అధికారికంగా ఫిర్యాదులు నమోదు చేస్తున్నట్లు తెలిపింది. అభ్యర్థులు, తల్లిదండ్రులు ఇలాంటి మోసగాళ్ల మాటలను నమ్మి మోసపోవద్దని, కేవలం ఎన్‌టీఏ అధికారిక ఛానల్స్‌లో వచ్చే సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. గతంలో జరిగిన పరీక్షలో లీకేజీ వ్యవహారం తీవ్ర దుమారం రేపడం, ఎన్‌టీఏపై విమర్శలు రావడంతో ఆ పరీక్షను రద్దు చేసి, తిరిగి రీ-ఎగ్జామ్ నిర్వహిస్తున్న తరుణంలో ఈ పుకార్లు రావడం గమనార్హం. ప్రస్తుతం ఈ లీకేజీ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. మరోవైపు, నీట్ రీ-ఎగ్జామ్ ప్రశ్నపత్రాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన అత్యంత సురక్షితమైన ప్రింటింగ్ ప్రెస్‌లో ముద్రిస్తున్నారంటూ వస్తున్న వార్తలను కూడా కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. ఈ ప్రచారంలో ఎంతమాత్రం వాస్తవం లేదని, ఆర్థిక శాఖ నీట్ ప్రశ్నపత్రాలను ముద్రించడం లేదని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ౘ×దీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. పరీక్షలకు సంబంధించిన విషయాల్లో కేవలం అధికారిక వర్గాల నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రమే నమ్మాలని కేంద్రం స్పష్టం చేసింది.

### 208 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష

**సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలతో జాగ్రత్త**

**జిల్లాల కలెక్టర్లకు సిఎస్ దిశానిర్దేశం**

**హైదరాబాద్, :** జూన్ 21వ తేదీన జరగనున్న నీట్ పరీక్ష ఏర్పాట్లపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 208 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24 నగరాల్లో 72,956 మంది విద్యార్థులు నీట్‌కు హాజరు కానున్నారని చెప్పుకొచ్చారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, విద్యుత్, తాగునీరు, రవాణా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు దిశానిర్దేశర చేశారు. నీట్ ప్రశ్నాపత్రాల రవాణాకు తొలిసారిగా భారత వైమానిక దళం సేవలు వినియోగిస్తున్నట్లు వివరించారు. ఈ పరీక్షల భద్రతకు ఈసారి ప్రత్యేక భద్రతా ప్రోటోకాల్స్ అమలు చేస్తున్నామని సీఎస్ రామకృష్ణారావు పేర్కొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా నిరోధానికి చర్యలు

**అధికారును ఆదేశించిన మంత్రి వివేక్**

హైదరాబాద్, జూన్6 : రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై మంత్రి వివేక్ వెంకటస్వామి సీరియస్ అయ్యారు.అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు నిఘా వ్యవస్థ బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లారీల కదలికలపై నిరంతరం పర్యవేక్షించాలని హుకుం జారీ చేశారు.

ఇసుక ఆదాయం పెంపుపై టీజీఎండీసీ అధికారులతో మంత్రి వివేక్ వెంకటస్వామి శనివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఇసుక నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని దిశానిర్దేశర చేశారు. అలాగే, సాండ్ బజార్ల పనితీరుపై మంత్రి వివేక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కీలక ఖనిజాల అన్వేషణ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖనిజ వనరుల సమర్థ నిర్వహణకు అమలు వ్యవస్థ పటిష్ఠం చేయాలని సూచించారు. అక్రమ మైనింగ్ నియంత్రణ చర్యలను మంత్రికి.. టీజీఎండీసీ అధికారులు వివరించారు. రాష్ట్ర ఖనిజ రంగంలో ఆదాయ వృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో 8 మంది మృతి

చెందిన సుమారు 25 మంది బాధితులు ఒక మహీంద్రా పికప్ వాహనంలో శనివారం ఉదయం తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. అయితే వీరి వాహనం జంగవాలా గ్రామం సమీపానికి చేరుకోగానే, ఎదురుగా వస్తున్న ఒక ట్రక్కును బలంగా ఢీకొట్టింది.

ఈ తీవ్రమైన ప్రమాదం కారణంగా నలుగురు వ్యక్తులు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరిన మరో నలుగురు చికిత్స పొందుతూ కన్నుమూశారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు, అత్యవసర వైద్య సిబ్బంది వేగంగా స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారందరినీ వెంటనే ఫిరోజ్‌పూర్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించి వైద్యసహాయం అందిస్తున్నారు. అయితే క్షతగాత్రులలో పలువురి పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉండటంతో మరణాల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని వైద్యులు భావిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన బంధువులు, సన్నిహితులు మరణించడంతో ఆసుపత్రి పరిసరాల్లో బాధితుల కుటుంబసభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ఈ ఘోర ప్రమాదంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదం జరగడానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

## సత్వరంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణాలు

**అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క**

**హైదరాబాద్, జూన్6** మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. 8 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఇవి మహిళల ఆత్మగౌరవ భవనాలని మంత్రి సీతక్క అభివర్ణించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సర్ అధికారులతో మంత్రి సీతక్క శనివారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మహిళా భవనాల నిర్మాణ పురోగతిని రోజూ పరిశీలిస్తామని తెలిపారు. ఈ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం సహించ బోమని హెచ్చరించారు. ఎంపీడీవోలు ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత, పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షించాలని దిశానిర్దేశర చేశారు. ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి పనుల్లో లక్ష్యాల సాధించాలని అధికారులకు.. మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

## హోటల్ స్లాబ్ కూలి నలుగురికి గాయాలు

వికారాబాద్, జూన్6 :

వికారాబాద్ జిల్లా మర్పల్లిలో శనివారం మధ్యాహ్నం ఓ హోటల్ స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలింది.ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. జేసీబీ సాయంతో సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాలకింద ఇంకెవరైనా ఉన్నారా అని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఆరా తీస్తున్నారు.

-----

ఆరోగ్యకర జీవనానికి ఆర్గానికి వ్యవసాయం

తాడేపల్లి ఆర్గానికి ఫామ్‌ను సందర్శించిన మంత్రి సవిత

అమరావతి,జూన్6(ఆర్ఎన్ఎ): ఆరోగ్యకర జీవనానికి ఆర్గానిక్ వ్యవసాయం అవసరమని మంత్రి సవిత అన్నారు. తాడేపల్లిలో ఆర్గానిక్ ఫామ్‌ను మంత్రి సవిత సందర్శించారు. శనివారం క్యాంప్ కార్యాలయం నుంచి సైకిల్‌పై ప్రాతూరు రోడ్డులోని ఆర్గానిక్ వెజిటబుల్ ఫామ్‌ను మంత్రి సందర్శించారు. అనంతరం సవిత మాట్లాడుతూ.. సేంద్రియ వ్యవసాయం పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందన్నారు. ఆర్గానిక్ కూరగాయలు ఆరోగ్య రక్షణకు మేలు చేస్తాయన్నారు. క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణకు సేంద్రియ ఆహారం అవసరమని చెప్పుకొచ్చారు. 15 ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో ఫామ్ సాగు చేస్తోందని.. రసాయన ఎరువులు లేకుండా కూరగాయలు, ఆకుకూరల సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఇంధన పొదుపు కోసం సైకిల్ వినియోగాన్ని మంత్రి ప్రోత్సహించారు. దగ్గర ప్రాంతాలకు కాలినడకన లేదా సైకిల్‌పై వెళ్లాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇంధన వాహనాలు వినియోగించాలన్నారు. ప్రధాని మోదీ పిలుపు, సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుదామని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

---


# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

❑ బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు

ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలం, జూన్ 06(జనసంఘర్షణ):

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయితీలో మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు మండల అధికారతో కలిసి గ్రామ సభ నిర్వహించిన బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాడి రాంబాబు మాట్లాడుతూ..ఈ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీలో అన్ని డిపార్ట్మెంట్స్ అన్ని రంగాలలో అభివృద్దే ధ్యేయంగా మంత్రివర్యులు సీతక్క చొరవతో అన్ని శాఖలో బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ ముందుకు వెళ్తుంది అన్నారు. మహిళ సమాఖ్య భవనం, అంగన్వాడీ భవనాలు రోడ్స్, బుట్టాయిగూడెనికి కేటాయించడం జరిగింది. ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా ధర్బార్ 99 రోజుల ప్రజా పాలనా నేరుగా అధికారులను ప్రజల దగ్గరకు పంపించి ప్రజల సమస్యను తెలుసుకోవడం ప్రభుత్వం మంచి కార్యక్రమం పెట్టడం చాలా మంచి కార్యక్రమం అని ప్రభుత్వనికి, మంత్రివర్యులు సీతక్క కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. అంగన్వాడీ బడి బాట ర్యాలీ తియ్యడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాలు ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ లబ్ధిదారులకు అందించే పోషకహారాలను మరింత నాణ్యమైన పోషకహారం పెట్టలని ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుంది, క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలి మంత్రివర్యులు సీతక్క (డి డబల్యూ ఓ )లతో వీడియో కాన్ఫిరెన్స్ సమీక్షలు చేస్తున్నారు అని అన్నారు. అలాగే 05 సంవత్సరాలు నిండిన చిన్నారులు ప్రతి ఒక్కరు బడి బాట పట్టేలా తల్లితండ్రులు చూడాలి. విద్యాపట్ల ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రత్యేక శ్రద్దతో ఒక శిత్తశుద్ధితో విధ్యపై విద్యార్థుల చదువుకై అన్ని రకలుగా ప్రభుత్వం సకరిస్తుంది అని 5 సం"నిండిన ప్రతి ఒక్క చిన్నారులను బడికి పంపాలని బుట్టాయిగూడెంలో ర్యాలీ తియ్యడం జరిగింది. ఈ కార్యక్రమం మండల స్పెషల్ అధికారి వెంకట్ నాయకులు, డిప్యూటీ తహసీల్దార్, ఏపీఓ, పాఠశాల హెచ్ఎం, ఏఇఓ కళ్యాణి, సూపర్ వైజర్, బుట్టాయిగూడెం పంచాయతీ సెక్రటరీ, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గంగలక్ష్మి, గ్రామ వార్డు మెంబర్స్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఫిల్డ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




# రాకేష్ రెడ్డి యాప్ ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

❑ ఈ నెల 8న 'రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్' లాంచ్: లావుడ్యా సత్యనారాయణ
❑ నిరుద్యోగులకు వరం 'రాకేష్ రెడ్డి యాప్'.. విజయవంతం చేయండి
❑ కొత్తగూడెం క్లబ్‌లో 'రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్' ఆవిష్కరణ

కొత్తగూడెం జూన్ 06 (జన సంఘర్షణ)

కొత్తగూడెం క్లబ్‌లో ఈ నెల 8న జరగనున్న "రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్" లాంచ్ కార్యక్రమాన్ని విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల పార్టీ అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉచిత పోటీ పరీక్షల శిక్షణ అందించాలనే ఉన్నత లక్ష్యంతో కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రముఖ విద్యా సంస్థ 'చక్రవర్తి ఈ-క్లాస్‌రూం' భాగస్వామ్యంతో ఈ ప్రత్యేకమైన యాప్‌ను రూపొందించినట్లు మండల పార్టీ అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ వివరించారు. ఈ సందర్భంగా సుజాతనగర్ మండల పార్టీ అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులకు మరియు నిరుద్యోగ యువతీ యువకులకు ఈ యాప్ ఒక గొప్ప వరమని కొనియాడారు. పోటీ పరీక్షలకు సంబంధించిన నాణ్యమైన కోర్సులు, స్టడీ మెటీరియల్, మరియు అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం ఇందులో పూర్తిగా ఉచితంగా లభించడం అభినందనీయమన్నారు. ఈ నెల 8వ తేదీ (సోమవారం) ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్, రైటర్ బస్తీలో ఈ యాప్ లాంచ్ మరియు అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించబడుతుందని బిఆర్ఎస్ సుజాతనగర్ మండల పార్టీ అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఉద్యోగ సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, యాప్ ద్వారా లభించే ఉచిత శిక్షణతో తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ సూచించారు. మరిన్ని వివరాల కోసం 96760 16807 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.




# ఐటీడీఏ సమీక్ష జరిపి గిరిజన సమస్యలు పరిష్కరించాలి

❑ పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి: ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్
❑ ఐటీడీఏ సమావేశాలు నిర్వహించకపోవడంపై మాజీ ఎంపీ మిడియం బాబురావు ఆగ్రహం
❑ జీవో నెం.3 పునరుద్ధరించి, ప్రత్యేక డీఎస్సీ చేపట్టాలి: మిడియం బాబురావు
❑ ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుంటే ఉద్యమం తప్పదు: గిరిజన సంఘం హెచ్చరిక

భద్రాచలం జూన్ 06 (జన సంఘర్షణ)

అశ్వరావుపేట మండలంలోని శ్రీశ్రీ కళ్యాణ వేదిక ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గౌరీ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీ, సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబురావు మాట్లాడుతూ.. ఏళ్లు గడుస్తున్నా ఐటీడీఏ పాలకమండలి సమీక్ష సమావేశం నిర్వహించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి జరగాల్సిన ఈ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేసి, పెండింగ్‌లో ఉన్న ట్రైకర్ లోన్లు, సోలార్ విద్యుత్, మారుమూల ప్రాంతాలకు మంచినీటి బోర్లు, రహదారులు మరియు త్రీఫేస్ కరెంటు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా, తరతరాలుగా సాగు చేసుకుంటున్న ఆదివాసి రైతులకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం కొత్తగా ఒక్క ఎకరానికి కూడా హక్కు పత్రాలు (పోడు పట్టాలు) ఇవ్వలేదని మిడియం బాబురావు విమర్శించారు. పైగా జిల్లా వ్యాప్తంగా సాగులో ఉన్న ఆదివాసులపై ఫారెస్ట్ అధికారులు దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. గిరిజనులపై దాడులు ఆపకపోతే రానున్న రోజుల్లో ఆదివాసుల నుండి తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతాల ప్రయోజనాల కోసం జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలని లేదా దానికి సమానమైన మరో జీవోను తీసుకురావాలని బాబురావు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి ఆదివాసి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. గత 40 ఏళ్ల క్రితం ఇతర రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం ఇక్కడికి వలస వచ్చిన ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడం వల్ల వారి పిల్లలు పైచదువులకు దూరమవుతున్నారని, భూములకు హక్కు పత్రాలు కూడా పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని, లేనిపక్షంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మడివి రమేష్, పాయం నరసింహారావు, సోడెం ప్రసాద్, కుంజా శ్రీను, దుబ్బ గోవర్ధన్, తోలెం మల్లయ్య, కొమరం కాంతారావు, రావుల శోభన్ బాబు, కొమరం చంటి, మడకం గోవింద్, పోడియం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీ పోరిక బలరాం నాయక్ పుట్టినరోజు వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల జూన్ 06(జనసంఘర్షణ) :

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పుట్టినరోజు వేడుకలు చర్ల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో మండల అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఆయురారోగ్యాలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాండవ రాయుడు, ఇర్రసవడ్ల రాము,రంగు నరసింహమూర్తి, గూడపాటి సుదర్శన్, పుగాకు సత్తిబాబు, కల్లూరి నాగేశ్వరరావు, వీరభద్రం, ఖజం విజయభాస్కర్, సర్లం బిక్షపతి, సున్నం గంగరాజు, మడకం రవి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎంపీ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా సేవలో ముందుండే నాయకుడు పోరిక బలరాం నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు అంటూ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలీయజేసారు.




## ఘనంగా 11వ వార్డు సభ: సీజనల్ వ్యాధులపై కౌన్సిలర్ మొగిలి లక్ష్మి అవగాహన

ఇల్లందు జూన్ 06 (జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ" కార్యక్రమంలో భాగంగా 11వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి ఆధ్వర్యంలో వార్డు సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలంలో ప్రబలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, వార్డులో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు చేరవేస్తూ, కాలువల్లో నీరు నిరంతరాయంగా వెళ్ళేలా చూడాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు. అలాగే వార్డు ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో కొబ్బరిబోండాలు, పాత టైర్లు, కుండీలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తపడడం ద్వారా దోమలు, ఈగల వల్ల సంక్రమించే మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, కలరా వంటి వ్యాధుల నుండి తమ కుటుంబాలను సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ నిరుడు ఉపేంద్ర, కమిటీ సభ్యులు ఎల్లయ్య, మోహన్ రావు, 11వ వార్డ్ ఆఫీసర్ మమత, ఆర్.ఐ బుచ్చయ్య, అంగన్వాడీ సూపర్ వైజర్ రోహిణి, ఆర్.పి లు ప్రణిత, నీల, ఏ.టీ.డబ్లూ సుశీల, పవన్, నందు తదితరులు పాల్గొన్నారు.




## ముత్తారపుకట్ట స్కూల్ అభివృద్ధికి ఎమ్మెల్యేకు వినతి

ఇల్లందు జూన్ 06 (జన సంఘర్షణ)

ఇల్లందు మండలం ముత్తారపుకట్ట పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కబ్బాకుల రవి ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చారు. తరగతి గదుల స్లాబ్, ఫ్లోరింగ్, కిటికీల మరమ్మతులు చేపట్టాలని కోరారు. వంటగది, మూత్రశాలలు, మరుగుదొడ్ల రిపేర్లతో పాటు నూతన మరుగుదొడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.



## ఈ నెల 8న ఉచిత పోటీ పరీక్షల శిక్షణ యాప్ ఆవిష్కరణ: బానోత్ హరిప్రియ నాయక్

❑ 'రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్' లాంచ్‌ను జయప్రదం చేయండి: మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్
❑ నిరుద్యోగ యువతకు 'రాకేష్ రెడ్డి యాప్' గొప్ప అవకాశం: బీఆర్ఎస్ ఇంచార్జ్ హరిప్రియ నాయక్

ఇల్లందు జూన్ 06 (జన సంఘర్షణ)

నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉచిత పోటీ పరీక్షల శిక్షణ అందించే లక్ష్యంతో రూపొందించిన "రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్" లాంచ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో చక్రవర్తి ఈ-క్లాస్‌రూమ్ భాగస్వామ్యంతో ఈ యాప్ సిద్ధమైంది. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత కోర్సులు, స్టడీ మెటీరియల్, నిపుణుల మార్గదర్శకత్వం ఈ యాప్ ద్వారా లభించడం ఒక గొప్ప అవకాశమన్నారు. ఈ నెల 8న (సోమవారం) ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్ (రైటర్ బస్తీ)లో జరిగే ఈ యాప్ లాంచ్ & అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌కు ఇల్లందు నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
ఆదివారం
07 జూన్ 2026

# పథకాలు అందని అర్హులు గ్రామ సభల్లో అర్జీలు పెట్టుకోండి: ఎమ్మెల్యే కనకయ్య

- ఇల్లందు వార్డు, గ్రామ సభల్లో ముమ్మరంగా వర్షాకాల సన్నద్ధత అవగాహన
- పరిసరాల పరిశుభ్రతతోనే అంటువ్యాధుల నివారణ: ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య
- అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ
- ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకే పెద్దపీట: ఎమ్మెల్యే కోరం

ఇల్లందు జూన్ 06 (జన సంఘర్షణ)

తెలంగాణ ప్రజా ప్రభుత్వం వర్షాకాల సన్నద్ధత దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పురపాలక పరిధిలోని 07, 08, 09, 12 వార్డులతో పాటు ఇల్లందు మండలం చల్లసముద్రం గ్రామంలో జరిగిన గ్రామ, వార్డు సభలకు ఇల్లందు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో అంటువ్యాధులను జయించాలంటే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొక్కల పెంపకం మనందరి సామాజిక బాధ్యతని, పల్లె ప్రాంతాల్లో రైతులు అంతర మార్పిడి పంటలపై దృష్టి సారించాలని కోరారు. అలాగే, ఓటర్ల ప్రక్రియ కొనసాగుతోందని, ఒకే ఇంట్లో వేర్వేరు బూత్‌లలో ఉన్న ఓట్లను దగ్గరి కేంద్రాల్లోకి మార్పించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళల ఆశీస్సులతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పథకంలోనూ మహిళలకే పెద్దపీట వేస్తూ, వారి పేరు మీదనే పథకాలు అందిస్తోందని



ఎమ్మెల్యే కనకయ్య స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిపోతే, ప్రస్తుత ప్రభుత్వం ఆ అప్పుల అసలు, వడ్డీలు చెల్లిస్తూనే పేదలకు సంక్షేమ పథకాలను చేరవేస్తోందని విమర్శించారు. ఇప్పటికే అర్హులైన పేదలకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు అందించామని, మలి విడత పంపిణీకి కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కానీ తమ ప్రభుత్వం రేషన్ కార్డుల జారీని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తోందని, ఇంకా పథకాలు అందని అర్హులైన లబ్ధిదారులు ఈ సభల్లో అర్జీలు పెట్టుకుంటే మంజూరు చేసే బాధ్యత ప్రజా ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. ఈ విస్తృత స్థాయి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు బొళ్ళ సూర్యం, మండల రాంమహేష్ పాల్గొన్నారు. వీరితో పాటు కౌన్సిలర్లు గోపగాని రాజు గౌడ్, రేఖ స్వరూప రవి శంకర్, గందె పద్మ సదానందం, రంప రమ్య జాన్సన్, చిల్లా విజయ భారతి, ఎస్‌కే సైదిమియా, కొర్లపాటి శివ కిరణ్, మెరుగు కార్తీక్, కో–ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, హసీనా, పర్రె స్వర్ణలత శ్రీను, చల్లసముద్రం సర్పంచ్ యేపే శంకర్, నాయకులు తాటి భిక్షం, ఎస్‌కే జానీ పాషా, మున్సిపల్ కమిషనర్ సందీప్, ఎంపీడీఓ ధన్ సింగ్, వ్యవసాయ, వైద్య, తదితర శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలంలో పోలీసుల ముమ్మర తనిఖీలు

- 39 వాహనాలు, మద్యం స్వాధీనం

భద్రాచలం జూన్ 06 (జన సంఘర్షణ)



భద్రాచలంలోని అయ్యప్ప కాలనీలో డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పోలీసులు భారీ స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ (ముమ్మర తనిఖీలు) నిర్వహించారు. స్థానిక శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సెర్చ్ ఆపరేషన్‌లో భద్రాచలం సీఐ ఎం. నాగరాజు సమక్షంతో పాటు సీఆర్‌పీఎఫ్ బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులు, సివిల్, ట్రాఫిక్ పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీలోని ప్రతి వీధిని, అనుమానాస్పద ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ విస్తృత తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు (డాక్యుమెంట్లు) లేనివి, అలాగే దీర్ఘకాలంగా పెండింగ్ చలానాలు ఉన్న 37 ద్విచక్ర వాహనాలను, రెండు ఆటోలను మరియు అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ కాలనీ వాసులతో మాట్లాడారు. పరిసరాల్లో గంజాయి రవాణా విక్రయాలు జరిగినా, లేదా ఎవరైనా కొత్త అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి







- ఆయనతోపాటు తెలంగాణ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు

పోతంగల్/జూన్6/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని రామ్ గంగానగర్ గ్రామంలో శనివారం రోజున 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు, పార్టీ కార్యకర్తలు అధికారులు, గ్రామ పెద్దలు పరిశీలించి కాంట్రాక్టర్లతో నిర్మాణ పనులు విషయం చర్చించి వారి వద్ద నుండి నిర్మాణానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుని వారికి తగిన సలహాలు సూచనలు చెప్పారు . అదేవిధంగా రామ్ గంగానగర్ గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవనానికి భూమి పూజ చేసి అట్టి భవనానికి ప్రభుత్వం వారు 20 లక్షలు మంజూరు చేసి ఇచ్చి డబ్బుని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, గంధపు పవన్, ఎంపీటీసీ వీరేశం ,పుప్పల శంకర్, ఏఎంసి చైర్మన్ హనుమంత్ ,మాజీ సర్పంచ్, విట్టల్, వర్ని శంకర్, రమేష్ సెట్, దిలీప్, మాజీ ఏఎంసి గంగాధర్, ఏజాజ్ ఖాన్, ఉమ్మడి మండలాల శంకర్ పటేల్, జుబేర్, బాబు ఖాన్, రెవిన్యూ సిబ్బంది ఇరిగేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో రెండు రాష్ట్రాల స్థాయి నృత్య పోటీలు

- బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు జూన్ 06 (జన సంఘర్షణ)



కీర్తిశేషులు బాల, సాయి జ్ఞాపకార్థం వెంకట్ డ్యాన్స్ అకాడమీ, వీబీసీసీ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ ఆదివారం ఇల్లందులోని సీఈఆర్ క్లబ్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి నృత్య పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఇల్లందు ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య ఆవిష్కరించి, కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 14న ఉదయం 9 గంటల నుండి వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్ విభాగాల్లో (సోలో, డ్యూయెట్ ప్రదర్శనలు) ఈ పోటీలు ప్రారంభమవుతాయి. పాల్గొనే అభ్యర్థులకు ఉచిత భోజన సదుపాయం, ప్రశంసా పత్రాలతో పాటు విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేస్తారు; ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ల కోసం 8374579497, 9030099139 నంబర్లలో సంప్రదించవచ్చు. ఈ బ్రోచర్ ఆవిష్కరణలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మండల రాము, డ్యాన్స్ మాస్టర్స్ శ్రీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ తిరుమలపూర్ పంచాయతీ భవన నిర్మాణ భూమి పూజ

పోతంగల్/జూన్ 6/(జన సంఘర్షణ)





నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ భవనానికి 20,00,000 ఇరవై లక్షల రూపాయలు మంజూరు చేయగా ఈరోజు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..అనేక అభివృద్ధి పనులు ఎస్సీ వాడలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు లక్ష రూపాయలు ఖర్చు పెడుతుంది. ఆ డబ్బును సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పుష్పాల శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, సునీల్ మాజీ మండల అధ్యక్షుడు ఎజాజ్ ఖాన్, మాజీ, మాజీ ఎంపీపి గందపు పవన్, మాజీ, ఎంపీటీసీ వీరేశం, సర్పంచ్ బోయి సైదవ్వ, ఉప సర్పంచ్ సంజీవ్, ఎమ్మార్వో సందీప్ ఎంపీడీవో చందర్, ఏఈ కరెంటు సిబ్బంది, ఇరిగేషన్ సిబ్బంది, మాజీ సర్పంచ్ శంకర్, గంటల విట్టల్, దిలీప్, రమేష్ సెట్, శీను, సాయిలు, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి ఉమ్మడి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి. శ్రీనివాస్

పోతంగల్/జూన్6/(జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లా కోటగిరి పోలీస్ స్టేషన్‌లో గత సంవత్సరాలుగా ఎస్సైగా సునీల్ బాధ్యతలు నిర్వహించారు. ఆయన స్థానంలో నూతన ఎస్సైగా జి. శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోతంగల్ మండల ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఎస్సై జి.శ్రీనివాస్‌కి చిరు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుణ్య అర్జున్, ఉపాధ్యక్షుడు గంధపు దత్తు, సలహాదారుడు యాదవరావు, లక్ష్మణ్, అజారుద్దీన్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో తెలుగు యువకుడి దారుణ హత్య

మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి/జూన్6/ (జన సంఘర్షణ)

అమెరికాలో తెలంగాణకు చెందిన యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. న్యూయార్క్ ఉన్నత చదువులు చదువుతూ, పిజ్జా డెలివరీ బాయ్ గా పని చేస్తున్న కుంచ అన్షుల్ను దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. నిన్న అర్ధరాత్రి నార్త్ ఫిలడెల్ఫియాలో పిజ్జా డెలివరీ చేస్తుండగా కాల్పులు జరపడంతో బుల్లెట్ గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. అన్షుల్ స్వస్థలం మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# కోనాపూర్‌లో గ్రామ సభ

బీబీపేట్ జూన్ 06 ( జన సంఘర్షణ )

కామారెడ్డి జిల్లా, బీబీపేట్ మండలం, కోనాపూర్ గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసారు. దాని తర్వాత గ్రామంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించడం. గ్రామంలో ఉన్న గుడిసెలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేష్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో పూర్ణచంద్రో దయ కుమార్, నరేంద్ర అగ్రికల్చర్ ఆఫీసర్ భరత్, పంచాయతీ సెక్రటరీ జిపిఓ స్వామి, ఐకెపి శ్రీనివాస్, ఏపీఎం ఇతర వివో లు, గ్రామస్తులు, ఆశాలు, అంగన్వాడీలు, లైన్ డిపార్ట్మెంట్లు, ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.





# వర్ని: నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్సులు రద్దు: కలెక్టర్

వర్ని/జూన్ 6/(జన సంఘర్షణ)




నకిలీ ఎరువులు విక్రయిస్తే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠీ హెచ్చరించారు. శనివారం వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామసభలో ఆమె మాట్లాడారు. ప్రజలకు పలు సూచనలు చేశారు. రైతులకు నష్టం కలిగించే ఏ విధమైన చర్యలను ఉపేక్షించేది లేదన్నారు. బోధన్ సబ్ కలెక్టర్ విజయలక్ష్మీ, తహశీల్దార్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## బోధన్: 35 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు సీజ్

బోధన్/జూన్ 6/(జన సంఘర్షణ)




మన ఊరు మన భద్రత మన బాధ్యతలో భాగంగా బోధన్లో పోలీసులు నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. శనివారం సాయంత్రం పట్టణంలోని రాకాస్ పేట్ గోసం బస్తీలో విస్తృత తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకట నారాయణ, విజయ్ బాబు, కృష్ణ, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఒకే డీడీపై రెండు మూడు ఇసుక ట్రాక్టర్లు తరలింపు

సాలురా మండలం తగ్గేల్లి/జూన్ 6/(జన సంఘర్షణ)




సాలురా మండలం తగ్గేల్లి మంజీరా పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ఇసుక అనుమతులు జారీ చేస్తున్న నేపథ్యంలో అక్రమాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రైవేట్ ఇండ్లు నిర్మించుకునే వారు ఆన్‌లైన్ ద్వారా డబ్బులు చెల్లించి ఇసుక బుక్ చేసుకుంటున్నారు. అయితే ఈ విధానాన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు ఒకే డీడీ పై రెండు నుంచి మూడు ట్రిప్పుల వరకు ఇసుక తరలిస్తున్నారని సమాచారం. దీంతో ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలుగుతోందని, నిజమైన లబ్ధిదారులకు ఇసుక అందకుండా ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఆర్ ఐలు ఉండగానే ఈ విధంగా జరుగుతుందంటే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై, అక్రమార్కులకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అక్షర శిల్పి.. చర్ల కళాబంధు

◆ కీ "శే" శ్రీ సి వి కె రావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 06(జనసంఘర్షణ ):



చర్ల మట్టి గుండెల్లోంచి పుట్టిన అక్షర స్వరమా!
గోదావరి తరంగాల సాక్షిగా సాగిన సామాజిక రథమా!
నాటి నేటి జీవన చిత్రాలను కళ్ళకు కట్టిన ద్రష్ట మీరు !
" నేను- నా ప్రాంతం" అంటూ స్వాసించిన మాతృమూర్తివి నీవు,!
గిరిజన పల్లెల గుండె చప్పుళ్లను విన్నారు
ఏజెన్సీ బ్రతుకు చిత్రాన్ని కావ్యంగా మలిచారు
రంగస్థలంపై మీ నటన ఒక జీవన ప్రవాహం
నాటక రంగ పరిరక్షణే మీ ఆశయం, మీ శ్వాస.
ఉమ్మడి రాష్ట్ర వేదికలపై చర్ల జెండా ఎగురవేశారు
నాటక పోటీల నిర్వహణలో కళామతల్లిని పూజించారు
రాజకీయ సామాజిక పంథా లో మీరు నడిచిన బాట,
నేటికీ ఏజెన్సీ ప్రజల గుండెల్లో ఒక పచ్చని తోట.
పదవుల కన్నా ప్రజల మన్ననలే మిన్న అనుకున్నావు
అందుకే జనం గుండెల్లో " కళాబంధు "వై నిలిచావు
అక్షరం ఉన్నంతవరకు మీ కీర్తి సజీవం,
మీరు వెలిగించిన కళాజ్యోతి నిరంతర ప్రకాశం,
98వ జయంతి వేళ. ఓ అక్షర యోధ!
చర్ల మండలం మీ స్మృతులతో పులకిస్తోంది
ఉమ్మడి ఆంధ్ర కళాలోకం మీకు వినమ్ర నివాళి అర్పిస్తోంది!
ఏజెన్సీ కళాతపస్వి, కళాబంధు
కీ "శే " శ్రీ సివికే రావు 98వ జయంతి సందర్భంగా ఇదే నా అక్షర నివాళి.

**రచన :బత్తుల వెంకటేశ్వర్లు, చర్ల**

## ప్రజా ప్రభుత్వంలో ప్రైవేట్ విద్య సంస్థల దోపిడీ అరికట్టాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, జూన్ 06(జనసంఘర్షణ ):




ప్రవేట్ విద్యాసంస్థల దోపిడి అరికట్టాలని, ప్రభుత్వ నిబంధన ను విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తే గుర్తింపు రద్దు చేయాలని. మంత్రుల నివాసం ముట్టడి పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, ఈ సందర్భంగా హైదరాబాద్ వెళ్తున్న పిడిఎస్ యు నాయకుల్ని అక్రమంగా పోలీసులు రాత్రి భద్రాచలం బస్టాండ్ లో అరెస్ట్ చేశారు. ప్రైవేటు,కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీ ఇష్టానుసారంగా జరుగుతోంది.విద్యా ప్రజలకు భారంగా మారింది.తెలంగాణలో ఫీజుల నియంత్రణ చట్టం చెయ్యాలని,ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడి నిర్వహిస్తున్నాం. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా విద్యారంగంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా మాటలకు మాత్రమే పరిమితమయ్యారు. ముఖ్య మంత్రి గానే విద్యా శాఖ మంత్రిగా ఉన్న చిత్తశుద్ధిలేకుండా వ్యవహరిస్తున్నారు, జూన్ 12 విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతుంది. తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని పిడిఎస్ యు డిమాండ్ చేస్తూ నిర్వహించే, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు దండుగుల రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ లు అరెస్టు నీ తీవ్రంగా ఖండిస్తున్నాము.

## పట్టపగలు ఎర్రటి ఎండలో రుద్రూర్ అంతా వెలుగుమయం

◆ **తాసిల్దార్ కార్యాలయం అనగా సమీకృత భవనం ఎదుట పట్ట పగలే వెలుగుతున్న బల్బులు**

◆ **సమీకృత భవనం ఎంట్రన్స్‌లోనే వాహనాల నిలుపుదల ప్రజల రాకపోకలకు కష్టకాలం**


రుద్రూరు/జూన్ 6/(జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లా రుద్రూరు మండల కేంద్రంలో రుద్రూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట అదే విధంగా సమీకృత భవనం ఎదుట అంగడి బజార్ తో పాటు ప్రధాన రహదారి పక్కన టోటల్గా రుద్రూరు అంతా వెలుగుమయం అనగా ఎర్రటి ఎండలో, పక్కపగల వెలుగుతున్న బల్బులు పలువురికి ఆశ్చర్యానికి గురిచేసినయని చర్చలు చేసుకుంటున్నారు, పట్టపగలు బల్బులు వెలిగితే విద్యుత్ వృధా కాదా, విద్యుత్ బిల్లులు ప్రభుత్వానికి అదనపు భారం పడదా అని పలువురు చర్చలు చేసుకుంటున్నారు. దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు, మహిళలకు ప్రజా ప్రభుత్వంలో పెద్దపీట

హైదరాబాద్ /జూన్ 6/(జనసంఘర్షణ)




రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోన్న ప్రజా ప్రభుత్వం. 25,035 రైతు కుటుంబాలకు రూ.20,616 కోట్ల రుణమాఫీ. 2024-25లో రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ. 67 లక్షలు మంది మహిళలకు.. 0 వడ్డీతో రూ.60వేల కోట్ల రుణాలు. 1000 బస్సులు కొనుగోలు చేసి మహిళలను యజమానులను చేశాం. హిందూ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## మోపాల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ బి. ప్రకాష్ యాదవ్

మోపాల్/జూన్6/(జన సంఘర్షణ)




నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని మోపాల్ పోలీస్ స్టేషన్‌ను శనివారం నిజామాబాద్ ఏసీపీ బి. ప్రకాష్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్శనలో, ఆయన స్టేషన్ పనితీరును సమీక్షించి, రికార్డులు, కేసు ఫైల్స్ పరిపాలనా వ్యవహారాలను పరిశీలించారు. అయన పోలీసులకు విజిబుల్ పోలీసింగ్ మరియు ఎఫెక్టివ్ పెట్రోలింగ్‌ను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో పోలీసుల ఉనికి స్పష్టంగా ఉండాలని ఆయన ఆదేశించారు. అలాగే రికార్డులు, ఫైల్స్‌ను సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో పనులను పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలనే ఆదేశంతో, సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్‌ను విస్తరించాలనే సూచనతో ఆయన కార్యక్రమాన్ని ముగించారు.

## ట్రాన్స్‌జెండర్ మహిళ శస్త్రచికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం

హైదరాబాద్/ జూన్ 6/(జన సంఘర్షణ)



తెలంగాణ సామాజిక చరిత్రలో తొలిసారిగా ట్రాన్స్‌జెండర్ మహిళకు బ్రెస్ట్ ఇంప్లాంటేషన్ శస్త్రచికిత్స కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించారు. తెలంగాణలో ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు అందరితో సమానమైన అవకాశాలు కల్పిస్తుంది ప్రజా ప్రభుత్వం. తాజాగా ఆరోగ్య సేవలను కూడా అందుబాటులోకి తెచ్చి గౌరవప్రదంగా జీవించే హక్కును కల్పిస్తూ వారిని మరింత బలోపేతం చేసే దిశగా మరో అడుగు పడిందని క్వీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ పేర్కొంది. బ్రెస్ట్ ఇంప్లాంటేషన్ శస్త్రచికిత్స విజయవంతమైన నేపథ్యంలో క్వీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఎం. ముకంద మాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఓఎస్ డీ వేముల శ్రీనివాసులుని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభ సందర్భంగా, ట్రాన్స్‌జెండర్ సమాజ సభ్యులు సంక్షేమం, సాధికారత, సామాజిక సమగ్రత కోసం అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లు ఇతర సమాజ సభ్యుల సంక్షేమం కోసం, ముఖ్యంగా వారి ఆరోగ్య అవసరాల పరంగా, ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఇదివరకే ప్రకటించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
ఆదివారం
07 జూన్ 2026

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన సీఎం చంద్రబాబు

- సమస్యల నివేదనకు భారీగా తరలివచ్చిన ప్రజలు



**కుప్పం,జూన్ 06 (జనసంఘర్షణ):**
వివిధ సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. శనివారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలను నివేదించేందుకు భారీ ఎత్తున తరలివచ్చారు. ప్రజలు ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను నివేదించి అర్జీలు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ తరగతులు..

**తొట్టంబేడు జూన్ 06 (జనసంఘర్షణ):**



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు, శ్రీకాళహస్తి, మున్సిపాలిటీలోని అంగన్వాడీ కార్యకర్తలకు పూడి గ్రామంలోని స్కూల్ నందు శ్రీకాళహస్తిలోని జడ్పీహెచ్ఎస్ బాయ్ స్కూల్, బాబు అగ్రహారం స్కూల్ నందు అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించారు..ఈ శిక్షణతరగతులు సిడిపిఓ శాంతిదుర్గా ఆధ్వర్యంలో, రిసోర్స్ పర్సన్స్ గా తొట్టంబేడు పీహెచ్సీ డాక్టర్, సిహెచ్ఓ పాల్గొని, పిల్లలలో దీర్ఘకాలిక లోపాలను ఎలా గుర్తించాలి. వాటిని తగ్గించడానికి తగిన చర్యలు ఎలా తీసుకోవాలి? ఎర్లీ ఇంటర్వెన్షన్ ఎలా ఏ దశలో ప్రారంభించాలి అనే వాటిపై అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలకు పిపిటి రూపంలో వర్చువల్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో శారీరక, మానసిక అభివృద్ధిని అత్యంత కచ్చితంగా అంచనా వేయడానికి ఈ నూతన ఏ ఎల్ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుంది. పిల్లల ఎదుగుదలలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి, సత్వరమే తగిన చర్యలు తీసుకోవడానికి క్షేత్రస్థాయి అంగన్వాడి కార్యకర్తలను సన్నద్ధం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా తొట్టంబేడు మెడికల్ ఆఫీసర్ లహరి, పీహెచ్సీ బేగం, సి హెజ్ ఓ, సూపర్వైజర్స్ హరిత,భాగ్య, ప్రియాంక, మారియమ్మ, మంజుల పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**ఐరాల జూన్ 6 (జనసంఘర్షణ):**
రహస్యంగా కోడిపందాలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఐరాల ఎస్సై జయశ్రీ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్సై జయశ్రీ తన సిబ్బందితో కలిసి మొరంపల్లి గ్రామ శివార్లలో గుంపులుగా చేరి కోడి పుంజులతో పందేలు ఆడుతుండగా మెరుపు దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిలో ఐరాల మండలం, తోటివారిపల్లికి చెందిన జు.గుణశేఖర్, పూతలపట్టు మండలం అలగానపల్లి గ్రామానికి చెందిన ౧.భరత్, ఐరాల మండలం, మొరంపల్లి కి చెందిన శ్రీనివాసులును అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 3 పందెం కోళ్ళు, 11,000/- రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కోర్టు భవనంలో లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని జిల్లా జడ్జికి వినతి...

- శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

**శ్రీకాళహస్తి జూన్ 06 (జనసంఘర్షణ):**
శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శనివారం చిత్తూరులో జిల్లా జడ్జి ని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి కోర్టులో ప్రస్తుతం తగిన సంఖ్యలో న్యాయమూర్తులు లేకపోవడం వల్ల కేసుల పెండింగ్ అధికంగా ఉందని, వెంటనే న్యాయమూర్తులను నియమించి న్యాయ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, కోర్టు భవనంలో లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో కక్షిదారులు, న్యాయవాదులు రెండు అంతస్తులు ఎక్కి దిగడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లిఫ్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్‌కు ప్రత్యేక భవనం లేకపోవడంతో బార్ అసోసియేషన్ భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా జడ్జిని కోరారు.ఈ వినతులపై జిల్లా జడ్జి సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరంభాకం మునిప్రసాద్, ఉపాధ్యక్షుడు కాకి చిన్న అంకయ్య, కార్యదర్శి తులసీరామ్, సీనియర్ న్యాయవాదులు కన్నలి ప్రభాకర్ రెడ్డి, కె. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 41 మందికి 23 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ


- పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి కొండంత అండ
- ఎమ్మెల్యే మురళీమోహన్



**పూతలపట్టు జూన్ 6 (జనసంఘర్షణ):**
పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా ఉందని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. శనివారం చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో పూతలపట్టు నియోజకవర్గం లోని 41 మంది లబ్ధిదారులకు 23 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే కాకుండా, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. నిరుపేదలమైన మాకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యేకి స్థానిక ప్రజాప్రతినిధులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పూతలపట్టు.ఐరాల. తవణంపల్లి. బంగారుపాళ్యం. యాదమరి టిడిపి కన్వీనర్లు దొరబాబు చౌదరి, వెంకటేశ్వర చౌదరి, ఎన్పి ధరణి చౌదరి, మొరార్చి యాదవ్, కానిపాకం పాలకమండలి చైర్మన్ మనీ నాయుడు, నాయకులు గంగారపు హరిబాబు , నియోజకవర్గ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమాలపై దాడులు తగవు

- నీరుగట్టు నగేష్‌పై హత్యాయత్నాన్ని ఖండించిన సూరిబాబు



**కేవీబీ పురం- జూన్ 6 (జనసంఘర్షణ):**
నవ సమాజ ఫెడరేషన్ జాతీయ వ్యవస్థాపకుడు నీరుగట్టు నగేష్‌పై జరిగిన హత్యాయత్నాన్ని నవ సమాజ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి సూరిబాబు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సామాజిక కార్యకర్తపై దాడి జరగడం బాధాకరమని పేర్కొన్నారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం ఆందోళనకర పరిణామమన్నారు. సమాజంలో మంచి గుర్తింపు పొందిన వ్యక్తులపై కొందరు అసాంఘిక శక్తులు కుట్రపూరితంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని అన్నారు.సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం లక్ష్యంగా చేపడుతున్న ఉద్యమాలను అడ్డుకునే ప్రయత్నాలు ఎంత చేసినా వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. చట్టబద్ధమైన మార్గాల్లోనే తమ పోరాటం కొనసాగుతుందని, హింసకు తమ ఉద్యమాల్లో ఎలాంటి స్థానం లేదని పేర్కొన్నారు.నీరుగట్టు నగేష్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాలని కోరారు.

## బాలికల భవిష్యత్‌కు కిషోర్ వికాసం బాటలు

**కేవీబీ పురం, జూన్ 6 (జనసంఘర్షణ):**
యుక్తవయసు బాలికలు ఆరోగ్యవంతంగా, ఆత్మవిశ్వాసంతో ఎదిగి సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలంటే సరైన అవగాహన ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని ఆదరం గిరిజన కాలనీలో శుక్రవారం నిర్వహించిన కిషోర్ వికాసం అవగాహన కార్యక్రమంలో బాలికలకు పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు.
సమీకృత శిశు అభివృద్ధి సేవల పథకం (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో, సీడీపీఓ సౌభాగ్యమ్మ సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి సూపర్వైజర్లు రాజేశ్వరి, కల్పలత నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుక్తవయసులో శారీరక, మానసిక మార్పులను సమర్థంగా ఎదుర్కొనేందుకు వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్య ద్వారా జీవితంలో మెరుగైన అవకాశాలు లభిస్తాయని, చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా స్వయం అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. అలాగే బాలికలు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.



ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఐవీఆర్ కాల్స్ సేవలను వినియోగిం చుకోవడం ద్వారా ఆరోగ్యం, విద్య, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సేవలు బాలికల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్ ప్రణాళికలకు తోడ్పడతాయని పేర్కొన్నారు. స్వీయ రక్షణ, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాల పెంపొందనపై కూడా బాలికలకు సూచనలు అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త శ్రీదేవి, స్థానిక మహిళలు, బాలికలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చెరువులలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు ఆపండి.. సిపిఎం

సత్యవేడు మండలంలోని నీటిపారుదల చెరువులలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలను ఆపాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్ధన్, సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ డిమాండ్ చేశారు. శనివారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ సత్య వేడు మండలంలోని చేన్నేరి ,తొండుకులి,మధనంజేరి, జడేరి, అల్లపుగుంట, రాజు గుంట, కడివేడు, వా నెల్లూరు, శరణం భూదురు ఖాదిరివేడు తదితర గ్రామాలలో స్థానికేతరులు యదేచ్ఛగా గ్రావిల్ త్రవ్వకాలు జరిపి అక్రమంగా తమిళనాడుకు తరలించి కోట్ల రూపాయల గడిస్తూ న్నారని విమర్శించారు. ఇక్కడి చెరువుల్లో గ్రావెల్ తవ్వకాలకు ఎవరు అనుమతులు ఇచ్చారో అర్థం కావడం లేదని తెలిపారు .ఇరిగేషన్ అధికారులు కానీ అటు పంచాయతీ అధికారులు కానీ మరోపక్క రెవెన్యూ అధికారులు కానీ సంబంధం లేకుండా పైనుంచి ఉన్నతాధికారుల స్థాయిలో అనుమతులు తెచ్చుకున్నామంటూ స్థానికులను, రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ భారీ యంత్రాలతో ఆటు చెరువుల్లోని గ్రావెల్ను మరోపక్క తెలుగు గంగ మట్టిని దొంగచాటుగా తమిళనాడుకు తరలిస్తూ కోట్ల రూపాయల గడిస్తూ ఇక్కడి రోడ్లను ధ్వంసం చేస్తూ ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ, అనేక ప్రమాదాలకు కారణం అవుతున్న గ్రావెల్ అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. అక్రమ రవాణాపై చర్యలు తీసుకొని అధికారులు అక్రమ రవాణా దారులకు మద్దతు పలుకుతూ వారికి అనుముతులు ఉన్నాయంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ వారికే వంత పాడుతున్నారని ఆవేదన చెందారు. తక్షణమే జిల్లాస్థాయి అధికారులు స్పందించి ఇటు గ్రావెల్ అక్రమ దశీధాలను, అక్రమ ఇసుక దందాను కూడా ఆపాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే స్థానిక రైతులను కలుపుకొని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



## కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి..

**చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి..**

**బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ వైస్ ప్రెసిడెంట్**





**హనుమకొండ :**
కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కాంట్రాక్టర్లను నిలబెట్టాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వేముల సత్యమూర్తి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యమూర్తి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులను ఎటువంటి ప్రభావాలు, సిఫారసులు, వివక్ష లేకుండా క్రమ పద్ధతిలో చెల్లింపు చేయాలని సంవత్సరాలుగా బిల్లుల కోసం ఎదురుచూస్తున్న కాంట్రాక్టర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. బిల్లులు చెల్లించకపోవడం వల్ల కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అవుతూ కొంతమంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లకు బిల్లు ఆలస్యం ఆవ్వడం వల్ల కాంట్రాక్టర్లకే కాకుండా కాంట్రాక్టర్లపై ఆధారపడ్డ వేలాదిమంది ఉద్యోగులు, ఇంజనీర్లు, సూపర్వైజర్లు,అకౌంటెంట్లు, యంత్రాల ఆపరేటర్లు, డ్రైవర్లు, కార్మికులు నిర్మాణ సామాగ్రిస్ సరఫరాదారులు అనేకమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంట్రాక్టర్ల హక్కులను కాపాడేందుకు, వారి డిమాండ్ల పరిష్కారం కోసం బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 18న హైదరాబాద్లో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ చైర్మన్లు బి. సుగుణాకర్ రావు, కటుకూరి దేవేందర్ రెడ్డి, యు సురేందర్, అడ్వైజర్ ప్రభాకర్ రెడ్డి, జనగాం సెంటర్ ఫాస్ట్ చైర్మన్ ఇమ్మడి దేవేందర్ రెడ్డి, వరంగల్ సెంటర్ చైర్మన్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన దినేష్ కుమార్ నీఅభినందించిన.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ /ప్రజావారధి:**
హైదరాబాదులోని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సంబంధిత ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, 22 దేశాల నుండి 2000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమాని కవి దినేష్ కుమార్ పాల్గొనడం జరిగింది. గంటపాటు 2000 మంది ఆపకుండా కీబోర్డ్ వాయించిన ప్రతిభను గుర్తించిన అధికారులు 777 మంది వాయిద్యకారులను ఎంపిక చేయడం జరిగింది. వారితో మన దినేష్ కుమార్ కూడా ఎంపిక అవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కె ఎస్ ఆర్ ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. కె ఎస్ ఆర్ గారు మాట్లాడుతూ ఇది మనకు ఎంతో గర్వకారణం ఇంకా ముందు ముందు ఇలాంటి రికార్డులను సాధించాలి ఎంతో ఎత్తుకి ఎదగాలి దానికి పూర్తిస్థాయిలో నా తోడు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపి అభినందించడం జరిగింది.

## శ్రీరంగగిరి బ్రహ్మోత్సవాలకు గవర్నర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరు



**ఉప్పల్/ప్రజావారధి:**
శ్రీరంగగిరిలో జూన్ 16 నుంచి 21 వరకు నిర్వహించనున్న ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరుకానున్నారు. జూన్ 18న సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు గవర్నర్ శ్రీ రంగనాథస్వామిని దర్శించుకోను న్నట్లు గవర్నర్ కార్యాలయం నుంచి ధృవీకరణ అందినట్లు నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గవర్నర్ వివిధ వైద్య రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పదిమంది ప్రముఖ వైద్యులకు 'వైద్యరత్న' విశిష్ట పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. వైద్యరంగంతో పాటు సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న నిపుణులను సత్కరించే కార్యక్రమాన్ని శ్రీ రామానుజ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందజేసి కార్యక్రమానికి ఆహ్వానించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా. ధనుంజయ,డా. కౌశల్ గోవర్ధన్ తదిత రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిగా ముష్యం శ్రీనివాస్



**ఉప్పల్**
ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత వేగం చేకూర్చే లక్ష్యంతో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిగా ముష్యం శ్రీనివాస్ ని నియమించారు. ఈ సందర్భంగా సైనిక్పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ముష్యం శ్రీనివాస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, డివిజన్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు,

# గ్రామాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం**

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**





**అశ్వారావుపేట :**
అశ్వారావుపేట నియోజకవర్గ దమ్మపేట మండలం లింగాలపల్లి జమేదారుబంజర దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయాలలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, పాల్గొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విడతల వారీగా నిర్వహిస్తున్న ఈ గ్రామసభలు ప్రజాపాలనకు అద్దం పడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన ఏడు ముఖ్య అంశాలపై గ్రామస్థులతో ప్రత్యక్షంగా చర్చించి వారి సమస్యలు సూచనలు అవసరాలను తెలుసుకున్నారు. త్రాగునీటి సరఫర వర్షాకాల సన్నద్ధత ఘనవ్యర్థాల నిర్వహణ జలసంరక్షణ మొక్కల పెంపకం వనసంరక్షణ ఓటర్లజాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వరదలు విపత్తుల నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించిన ఎమ్మెల్యే, పరిష్కారం కావలసిన ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు పరిపాలనా అనుమతులు సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి గ్రామ సభను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామసభలు కేవలం సమావేశాలు కాకుండా గ్రామాల భవిష్యత్ అభివృద్ధికి మార్గదర్శక వేదికలుగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి, ఈశ్వరప్రగడ నాగభూషణం, ఉప సర్పంచ్ ఆంగోత్ శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, ఎలక్ట్రికల్ ఏఈ రవికిరణ్,ఇరిగేషన్ ఏఈ కృష్ణ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేంద్ర, అగ్రికల్చర్ ఏఓ చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ జుంకీలాల్, వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు గ్రామపెద్దలు మహిళలు యువత గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ వద్ద ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులపై ఆర్ఎస్ఎస్ గూండాల దాడి యత్నం ఫాసిస్టు దమనకాండకు నిదర్శనం

**-ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర**






**హైదరాబాద్**
న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఈరోజు నిర్వహించిన కాక్రోచెస్ జనతా పార్టీ (సీజేపీ) జెన్ జీ "Gen-Z" నిరసన ధర్నా కార్యక్రమంలో భాగంగా నీట్, సీబీఎస్ఈ తదితర జాతీయ స్థాయి పరీక్షలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైన కేంద్ర ప్రభుత్వం మరియు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పోరాటం నిర్వహిస్తున్న ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకులు, కార్యకర్తలపై ఆర్ఎస్ఎస్ గూండాలు దాడికి ప్రయత్నించడం అత్యంత అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధం, ఫాసిస్టు ధోరణికి నిదర్శనం అని అఖిల భారత యువజన సమాఖ్య (AIYF) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ దేశ యువత భవిష్యత్తును చీకట్లోకి నెట్టిన మోడీ ప్రభుత్వం నీట్, సీబీఎస్ఈ తదితర పరీక్షల నిర్వహణలో ఘోరంగా విఫలమైందన్నారు ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షల నిర్వహణలో అవ్యవస్థ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన కేంద్ర ప్రభుత్వం తన వైఫల్యాలకు సమాధానం చెప్పాల్సిన బదులు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి, యువజన సంఘాలపై దాడులకు తెగబడటం సిగ్గుచేటన్నారు. ప్రత్యేకించి ఈ పోరాటానికి కాక్రోచెస్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలకు సంఘీభావం ప్రకటించి యువత సమస్యలపై గొంతెత్తడం, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం ఆర్ఎస్ఎస్ – బీజేపీ శక్తులకు మింగుడుపడలేదన్నారు . ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ మరియు సీజేపీ కలిసి యువత హక్కుల కోసం ఐక్యంగా నిలబడిన నేపథ్యంలోనే ఈ దాడి యత్నం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతను చూసి భయపడిన ఫాసిస్టు శక్తులు గూండాలను ప్రయోగించి ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం దుర్మార్గమైన చర్య అని వారు ఖండించారు,దేశంలో నిరుద్యోగం చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి చేరుకుందని . కోట్లాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో యువత జీవితాలను నాశనం చేస్తోందన్నారు . ఉద్యోగాలు కల్పించలేని ప్రభుత్వం, పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని ప్రభుత్వం, విద్యావ్యవస్థను రక్షించలేని ప్రభుత్వం ఇప్పుడు ప్రజాస్వామ్య నిరసనలను అణచివేయడానికి ఆర్ఎస్ఎస్ మూకలను ప్రయోగించడం దేశ ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పు అని వారు అన్నారు. ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ ) నాయకులు, కార్యకర్తలకు పూర్తి సంఘీభావం ప్రకటిస్తోందని, యువత, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై జరుగుతున్న ఈ న్యాయమైన పోరాటంలో మేము వారితో కలిసి ఉంటామని స్పష్టం చేస్తున్నామన్నారు . ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న ప్రతి శక్తికి AIYF అండగా నిలుస్తుందన్నారు. ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, సీజేపీ నాయకులు మరియు కార్యకర్తలపై దాడి యత్నానికి పాల్పడిన RSS గూండాలను వెంటనే అరెస్ట్ చేయాలని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఆర్ఎస్ఎస్ గూండాల దాడులు, బెదిరింపులు ప్రజాస్వామ్య ఉద్యమాలను ఆపలేవని . ఫాసిస్టు శక్తుల దమనకాండకు భయపడకుండా విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం మా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామమన్నారు.

## అచ్చే దిన్ అంటే ధరల పెరుగుదలతో ప్రజల జీవితం దుర్భరం చేయడమా?

**-పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో జూన్ 10న కలెక్టరేట్ ముట్టడి**

**-సీపీఐ కార్యాలయంలో గోడ పత్రిక విడుదల**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి,ఎస్.బోస్**



**ఉప్పల్/**
దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు, వంటగ్యాస్, పెట్రోల్,డీజిల్, విద్యుత్ చార్జీలు, విద్యా-వైద్య ఖర్చులు రోజురోజుకూ పెరుగుతూ ప్రజల జీవితాలను తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్నాయని, ఈ విధానాలను నిరసిస్తూ సీపీఐ రాష్ట్ర సమితి సమితి పిలుపులో భాగంగా ఈ నెల 10వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేయనున్నట్లు, ఈ కార్యక్రమానికి సంబందించిన గోడ పత్రికను సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జరగగా,ఈ సమావేశంలో విడుదల చేశారు. ఈ సమావేశం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నేతగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ మాట్లాడుతూ అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల బాధలను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిరుద్యోగం పెరుగుతోందని,మరోవైపు ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. సాధారణ కుటుంబం నెలవారీ ఖర్చులు భరించలేని స్థితికి చేరుకుందన్నారు. బియ్యం,పప్పులు, కూరగాయలు, వంటనూనె, గ్యాస్ సిలిండర్, పాల ధరలు పెరిగిపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల సమయంలో "అచ్చే దిన్" వస్తాయని చెప్పిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇవేనా మంచి రోజులు? అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గడం లేదన్నారు ? గ్యాస్ సిలిండర్ ధరలు సామాన్య ప్రజలకు అందని స్థాయికి ఎందుకు చేరాయని ? రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోతే, వినియోగదారులకు మాత్రం అధిక ధరలు ఎందుకు? నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వాలు ధరలను కూడా నియంత్రించలేకపోవడం ఎందుకు? కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్ల రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు ప్రజలకు ఉపశమనం కల్పించడంలో ఎందుకు విఫలమవుతున్నాయని వారు ప్రశ్నించారు. విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక సేవలు సామాన్యులకు భారంగా మారడానికి బాధ్యత ఎవరిది? ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని CPI స్పష్టం చేస్తోందన్నారు . ప్రజల జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నా పాలకులు ప్రచార ఆర్భాటాలు, కార్పొరేట్ అనుకూల విధానాలతో కాలక్షేపం చేస్తున్నారని ధ్వాజమెత్తారు. అదే విధంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను నియంత్రించాలని, నిత్యావసర వస్తువులపై ధరల నియంత్రణ అమలు చేయాలని, పెట్రోల్-డీజిల్-గ్యాస్ ధరలను తగ్గించాలని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (CPI) ఆధ్వర్యంలో ప్రజలు, కార్మికులు, రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని CPI మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమితి పిలుపునిస్తోందన్నారు. ఈ సమావేశంలో

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
శనివారం
06 జూన్ 2026

# పీఎస్ కాలనీలో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్ :**
రామంతాపూర్ డివిజన్ పరిధిలోని పీఎస్ కాలనీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక నాయకులు అధికారులు, కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ఉప్పల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేగా ఆయన స్థానిక సమస్య లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలోని డ్రైనేజీ సమస్యలు,సీసీ రోడ్ల నిర్మాణం,పార్కు అభివృద్ధి పనులు,సీసీ కెమెరాల ఏర్పాటు, కరెంట్ పోల్స్కు సంబంధించిన అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూ చనలు చేశారు.కాలనీలో మౌలిక వస తుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే అంతర్గత రహదారుల అభివృద్ధి కోసం సీసీ రోడ్ల పనులను వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా పార్కును ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతో పాటు, కాలనీలో భద్రతను పెంపొందించేందుకు కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.వీధి దీపాల కోసం అవసరమైన పోల్స్ ఏర్పాటుపై కూడా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని,పీఎస్ కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నేడు ఉప్పల్కు సీఎం రేవంత్ రెడ్డి రాక

**-ఎంఎంసీ నూతన కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ.**

**- భగాయత్లో విస్తృత ఏర్పాట్లు**





**ఉప్పల్**
తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదివారం ఉప్పల్ పర్యటనకు రానున్నారు. ఉప్పల్ భగాయత్లోని 10 ఎకరాల్లో రూ.98కోట్లతో నిర్మించనున్న మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి బ ˌ ˊ ా వి ు ఎ ˊ ్రా జ చేయనున్నారు.రూ.27కోట్లతో ఉప్పల్లో నిర్మించనున్న 100 పడకల ఆస్పత్రికి కూడా సీఎం శంకుస్థాపన చేస్తారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు జరగనున్న బహిరంగసభ వేదిగా మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రూ.1478 కోట్ల రూపాయలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రూ. 960 కోట్లతో నిర్మించనున్న ఏవోసీ సెంటర్ లో ప్రత్యమ్నాయ రహదారులకు... టీకేఆర్ కళాశాల జంక్షన్-గాయత్రినగర్ జంక్షన్-మందమల్లమ్మ జంక్షన్ వరకు రూ.416కోట్లతో నిర్మించనున్న ఆరులేన్ల ఫ్లైఓవర్కు ఇక్కడి నుంచే సీఎం భూమిపూజ చేస్తారు. యునిఫైడ్ డిజిటల్ లావాదేవీల కోసం సిద్దం చేసి ಃಃక్యూర్ యాప్ಃಃ ను సీఎం లాంఛనంగా ఆవిష్కరించనున్నారు. సీఎంతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్బాబు,మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఎమ్మెల్సీలు పాల్గొనున్నారు.ఏర్పాట్లు పరిశీలించిన వజ్రేష్ యాదవ్,పరమేశ్వర్రెడ్డి సీఎం రేవంత్రెడ్డి ఉప్పల్ పర్యనటకు విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరయ్యే అవకాశం ఉండటంతో భగాయత్ ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.సభా ప్రాంగణం,వేదిక నిర్మాణం, భద్రతా చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ,వాహనాల పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ నేపథ్యంలో శనివారం ఎంఎంసీ కమిషనర్ వినయ్కృష్ణారెడ్డి, జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఉప్పల్ ఎమ్మార్వో పూల్సింగ్ చౌహాన్,పోలీస్,ట్రాఫిక్ శాఖల అధికారులు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుముల పరమేశ్వర్రెడ్డి భగాయత్లో పర్యటించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. భూమిపూజ కార్యక్రమం నిర్వహించే స్థలాన్ని పరిశీలించిన అధికారులు సభా వేదిక నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. అలాగే ముఖ్యమంత్రి రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు, వాహనాల పార్కింగ్ స్థలాలు తదితర అంశాలపై సంబంధిత శాఖలకు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేశారు. పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు సౌకర్యవంతంగా కార్యక్రమానికి హాజరయ్యేలా ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలను కూడా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి కీలకంగా భావిస్తున్న మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ చేయనున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# నేటి సీఎం కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

- **సీనియర్ కాంగ్రెస్ నేత బొమ్మ గోని చైతన్య గౌడ్ పిలుపు**
- **నేడు ఉప్పల్ భగాయత్లో ఎంఎంసీ కార్యాలయ భవనానికి సీఎం శంకుస్థాపన**



**ఉప్పల్ :**
ఉప్పల్ భగాయత్లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న తరుణంలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి రావాలని చిల్కనగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొమ్మగోని చైతన్య గౌడ్ పిలుపునిచ్చారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు మందముల పరమేశ్వర్ రెడ్డి గారి సూచన మేరకు బొమ్మగోని చైతన్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో శనివారం చిల్కనగర్ డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం జరిగే ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కోసం ప్రతి ఒక్క విభాగాల కార్యకర్తలు పాటుపడాలని బొమ్మగోని చైతన్య గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి కీలకమైన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ భవనం నిర్మాణంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనా సేవలు మరింత మెరుగుపడటంతో పాటు ఉప్పల్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యాలయ ఏర్పాటుతో ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి కీలకంగా మారుతుందని, ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందుతాయని చెప్పారు.

# మహిళల భద్రత పోలీసుల ప్రధాన లక్ష్యం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,ఐపిఎస్**





**ధర్మసాగర్:**
మహిళల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పనిచేస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రెవిన్యూ మరియు పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ధర్మసాగర్ మండలం పెండ్యాల గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రామస్తులను ఉద్దేశిస్తూ వరంగల్ సీపీ ముందుగా మహిళల భద్రత గురించి మాట్లాడుతూ ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిపోవాలని, ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగి పోవాలని, మహిళలు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఆత్మ విశ్వాసం అవసరమని, మహిళల భద్రతకై షీ టీం విభాగం పనిచేస్తుందని ఎవరైనా వేధింపులకు పాల్పడితే మౌనం వీడి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మహిళలు తమ. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, పిల్లల అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకమని సీపీ చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు బాధ్యాయుతంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించగలమని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి,ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు,స్థానిక సర్పంచ్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో బూత్ లెవల్ ఏజెంట్లదే కీలక పాత్ర..

- బీజేపీ ఓటర్ల జాబితాలతో ప్రమాదకర రాజకీయాలు చేస్తోంది..
- ఓటు చోరీ ప్రయత్నాలపై ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలి..
- ప్రతి బిఎల్ బి పార్టీకి సైనికుడిలా పనిచేయాలి..
- ఓటర్ల జాబితానే ఎన్నికల విజయానికి తొలి మెట్టు..
- ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం..
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఓటును కాపాడాలి..
- బీజేపీ కుట్రలను ప్రజాస్వామ్యబద్ధంగా తిప్పికొట్టాలి..
- వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య





**స్టేషన్ ఘనపూర్ :**
ఎన్నికల్లో విజయం కేవలం ప్రచారంతో సాధ్యపడదని, బలమైన ఓటర్ల జాబితా నిర్మాణంతోనే విజయానికి పునాది పడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ లో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి BLA పార్టీకి సైనికుడిలా పనిచేస్తూ ప్రతి ఓటును కాపాడాలని ఎంపీ పిలుపునిచ్చారు. రఘునాథ్పల్లి మండలం, నిడిగొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో, శాసనసభ్యులు కడియం శ్రీహరితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా SIR (Special Intensive Revision) ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బూత్ స్థాయి నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,..దేశంలో ఓటర్ల జాబితా లను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించే ధోరణి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ముఖ్యంగా బీజేపీ ఓటర్ల జాబితాల విషయంలో అనుసరి స్తున్న విధానం ఆందోళన కలిగిస్తోందని విమర్శించారు. ప్రజల మద్దతుతో గెలవలేని పరిస్థితుల్లో ఓటర్ల జాబి తాల్లో మార్పుల ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. అది ఎలాంటి కారణాలతోనూ కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది. ఓటు చోరీ ప్రయ త్నాలపై అప్రమత్తంగా ఉండాలి. ప్రతి బూత్ అధ్యక్షుడు, ప్రతి BLA, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఓటు హక్కు పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో యోధుడిలా పనిచేయాలి అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.ఎన్నికల సమ యంలో మాత్రమే కాకుండా, ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ జరుగుతున్న ప్రతి దశలోనూ అప్రమత్తత అవసరమని ఎంపీ సూచించారు. ఇప్పటివరకు ఓటు వేసిన వారికీ కూడా భవిష్యత్తులో జాబితాలో పేరు లేకపో యే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరిం చారు. అందుకే ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు.వచ్చే మూడు నెలలు డోర్ టు డోర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహిం చాలని,కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పుల సవరణ, తొలగించబడిన పేర్ల గుర్తింపు వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ కోరారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రతి బూత్లో కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని పేర్కొన్నా రు, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమ లు చేసి ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసా గిం చాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయ డంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించే బాధ్యత కూడా బూత్ ఏజెంట్లపై ఉందని తెలిపారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉండాలని, ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం ప్రజాస్వామ్య విలువలను కాపాడ డానికేనని ఎంపీ పేర్కొన్నారు. ఓటర్ల జాబితానే ఎన్నికల విజయానికి తొలి అడుగు. బూత్ బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది. బీజేపీ కుట్రలను క్షేత్రస్థాయిలోనే తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడు కుందాం అని డాక్టర్ కడియం కావ్య పిలుపుని చ్చారు.అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రూపొందించిన 'బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్బుక్' ను ఆవిష్కరించి BLAలు, డివిజన్ ఇన్చార్జ్లకు అం దజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీనివాస్, బూత్ లెవల్ ఏజెంట్స్ ట్రైనర్ పి. రాజశేఖరరెడ్డి,జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపాలిటీ ఛైర్మన్ తాటికొండ వినయ్కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, అలాగే జనగామ, హనుమకొండ జిల్లాల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మరియు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, పీఏసీఎస్ ఛైర్మన్లు, దేవస్థాన కమిటీ ఛైర్మన్లు, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co